# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 08 సంచిక :272 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: సోమవారం 01-01-2024 | పేజీలు:4 వెల: 2.00


## నా హత్యకు జగన్ కుట్రపన్నారు

అమరావతి, బీటెక్ రవి సంచలన ఆరోపణలుతనను అంతమొందించేందుకు సీఎం జగన్ కుట్రపన్నారని ఆరోపించారు టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి. అందుకే తనకున్న ఇద్దరు గన్‌మెన్లను ప్రభుత్వం తొలగించిందని ఆరోపించారు. గన్ మెన్ ల తొలగింపుపై హైకోర్టును ఆశ్రయిస్తానని స్పష్టం చేశారు. జగన్ ఎక్కడ పోటీ చేస్తే అక్కడ తనకు టీడీపీ అవకాశం కల్పించాలని కోరారు. తనకు ఎవరితో శత్రుత్వం లేదన్నారు. కానీ వైఎస్ కుటుంబంతో ఉన్న రాజకీయ శత్రుత్వం వల్లే తనకు ప్రాణహాని ఉందన్నారు.తనకు ప్రాణహాని జరిగితే అందుకు సీఎం జగన్, ఆయన భార్య వైఎస్ భారతి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డే బాధ్యత వహించాలన్నారు. ఎన్నికల్లో అభ్యర్థులను మార్చాలనుకోవడం కాదు.. ముందు నిన్ను నువ్వు మార్చుకో జగన్ అంటూ హితవు పలికారు బీటెక్ రవి. మరో వైపు జగన్‌ను తీవ్రంగా విమర్శించారు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారని.. ఇప్పటి వరకు కేవలం 15శాతం మాత్రమే అమలు చేశారని విమర్శించారు.

## కొత్త బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్..





హైదరాబాద్, తెలంగాణలో 80 కొత్త ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కాయి. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి పచ్చజెండా ఊపి బస్సులను ప్రారంభించారు. తొలుత బస్సుల వద్ద పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సుల్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కొత్త బస్సులతో ప్రయాణికుల ఇబ్బందులు కొంతమేర తగ్గుతాయని తెలిపారు. న్యూ ఇయర్, సంక్రాంతి పండుగల సమయంలో కొత్త బస్సులను ప్రారంభించడంపై ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం స్కీమ్ వల్ల పెరిగిన రద్దీకి అనుగుణంగా.. కొత్త బస్సులను తీసుకొచ్చారు. అత్యాధునిక హంగులతో కూడిన 80 కొత్త బస్సు లు నేటి నుంచి అందుబాటులోకి వస్తున్నాయి. వాటిలో 30 ఎక్స్‌ప్రెస్, 30 రాజధాని ఏసీ, 20 లహరి స్లీపర్ కమ్ సీటర్ నాన్ ఏసీ బస్సులున్నాయి. ఈ ఆర్థిక ఏడాదికి గాను 400 కోట్ల వ్యయంతో అధునాతనమైన 1050 కొత్త డీజిల్ బస్సు లను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. వాటిలో 400 ఎక్స్ ప్రెస్, 512 పల్లె వెలుగు, 92 లహరి స్లీపర్ కమ్ సీటర్, 56 ఏసీ రాజధాని బస్సులున్నాయి. వీటికి తోడు పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ వాహనాలను హైదరాబాద్ సిటీలో 540, తెలంగాణలో ఇతర ప్రాంతాలకు 500 బస్సు లను TSRTC అందుబాటులోకి తీసుకొస్తోంది. ఈ బస్సులన్నీ విడతల వారీగా మార్చి 2024 నాటికి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా TSRTC ప్లాన్ చేసింది.

## తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం.. ఓడీలు రద్దు

హైదరాబాద్,తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. రవాణా శాఖలో ఆన్ డ్యూటీ(ఓడీ)లను రద్దు చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా రవాణాశాఖలో ఉన్న ఎంవీఐ, ఏఎంవీఐ, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ల ఓడీలు రద్దు అయ్యాయి. అటు, తెలంగాణ రవాణా శాఖలో ముగ్గురు జెటీసిలీను బదిలీ చేస్తూ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ జెటిసిగా ఉన్న పాండురంగ నాయక్ అడ్మిన్ గా బదిలీ అవ్వగా, హైదరాబాద్ జెటిసి అడ్మిన్ గా ఉన్న మమతా ప్రసాద్ ను ఐటి అండ్ వీఐజీకి బదిలీ అయ్యారు. హైదరాబాద్ జెటిసి ఐటి అండ్ విఐజిగా ఉన్న రమేష్ ను హైదరాబాద్ జెటిసిగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## రాహుల్,రేవంత్..అవినీతి ఎక్కడో చెప్తారా?



హైదరాబాద్,కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలన్నీ శుద్ధ అబద్ధమని స్వయంగా ఆ పార్టీ ప్రభుత్వంలోని మంత్రుల బృందామే ఒప్పుకున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి. శుక్రవారం ఐదుగురు మంత్రుల బృందం మేడిగడ్డ బరాజ్ వద్దకు కాళేశ్వరం సాక్షిగా ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలను ప్రజలకు వివరించారని చెప్పారు. ఇందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఆయన బీఆర్ఎస్ఎల్పీ ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. శ్వేతపత్రాల విడుదల, జ్యుడీషియల్ విచారణ, ప్రాజెక్టుల సందర్శన పేరుతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగింది రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి అనేక బహిరంగసభల్లో చేసిన ఆరోపణలన్నీ హంబక్ అని తేలిపోయిందని కడియం శ్రీహరి అన్నారు. మంత్రులు శుక్రవారం ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో కాళేశ్వరంకు రూ.93 వేల కోట్లు ఖర్చయిందని చెప్పారని, రూ.93 వేల కోట్ల ప్రాజెక్టుల్లో లక్ష కోట్ల అవినీతి ఎలా జరిగిందో ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు ద్వారా ఇప్పటికే 98 వేల ఎకరాల కొత్త ఆయకట్టు పెరిగిందని, 16 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగిందని పీపీటీలో ప్రభుత్వం అంగీకరించిందని అన్నారు. వీటిని బట్టి కాంగ్రెస్ ఆరోపణలన్నీ అబద్ధమని తేలిపోయిందని పేర్కొన్నారు.

### తుమ్మిడిహట్టికి కాంగ్రెస్ ప్రభుత్వాలేం చేశాయి?

తుమ్మిడిహట్టి దగ్గరే తాము ప్రాజెక్టును నిర్మిస్తామని పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తప్పుడు మాట మాట్లాడారని కడియం నీటిసంఘటన. అదీ ఎత్తిపోతల ప్రాజెక్టేనని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు గ్రావిటీ ద్వారా కాదనే అధ్యయనం ఉత్తమ్‌ని తెలుసుకుంటే మంచిదని సూచించారు. దానికీ విద్యుత్తు అవసరం ఉంటుందని అన్నారు. 'తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మిస్తే 160 టీకాలనీల నీటి లభ్యత ఉంటుందని, ఆ ప్రాజెక్టు విజయవంతం కాదని కేంద్ర జలవనరుల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి 2015 లేఖలోనే రాసింది. అన్నివైపుల నుంచి అసమ్మతులు ఉన్నా నాటి సీఎం వైఎస్సార్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది నిజం కాదా? 2008 నుంచి 2014 వరకు ఉమ్మడి ఏపీ, మహారాష్ట్రతోపాటు కేంద్రంలోనూ కాంగ్రెసే అధికారంలో ఉంది. ప్రస్తుతం మంత్రులుగా ఉన్నవారు కొందరు ఆనాడూ మంత్రులుగా ఉన్నారు. కనీసం కేంద్రజల సంఘం నుంచి అనుమతులు తెచ్చుకోలేకపోవటం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా?' అని ప్రశ్నించారు.మంత్రులు ఇచ్చిన పవర్‌పాయింట్‌ప్రజెంటేషన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93 వేల కోట్లు మాత్రమే ఖర్చయిందని చెప్పారు. మరి రూ.93 వేల కోట్ల ప్రాజెక్టులలో రూ.లక్ష కోట్ల అవినీతి ఎలా జరిగిందో ప్రభుత్వం ప్రజలకు చెప్పాలి.

### ఈపీసీ తెచ్చిందెవరు?

నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈపీసీ (ఎస్టిమేట్ ప్రొక్యూర్ అండ్ కన్‌స్ట్రక్షన్) తెచ్చి, దేశంలో ఎక్కడలేని విధంగా మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఇచ్చిందని కడియం కొత్తగా వచ్చింది. ప్రకటనలో 0.5 శాతం మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు లభిస్తాయని చెప్పి.. 2 నుంచి 2.5 శాతం ఇచ్చారని ధ్వజమెత్తారు. మొబిలైజేషన్ కోసమే దాదాపు రూ.651 కోట్లు ఖర్చుచేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టిపై 6,116 కోట్లు ఖర్చుపెట్టినా ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేదని తెలిపారు. 'కేసీఆర్' సీఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత తుమ్మిడిహట్టి దగ్గర నీటి లభ్యత లేదని తెలుసుకున్న తరువాత నీటి లభ్యత ఉన్నచోట కొత్తగా నిర్మించాలని తలంపుతో కాళేశ్వరానికి రూపకల్పన చేశారు. 248 టీఎంసీల నీటిని వినియోగించుకునేందుకు 13 జిల్లాలు, 31 నియోజకవర్గాలు, 121 మండలాలు, 1,698 గ్రామాల్లో నీటి వినియోగం, 19 లక్షల 63 ఎకరాల కొత్త ఆయకట్టు, 18.62 లక్షల స్థిరీకరణతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. నిర్మాణానికి అవసరమైన సీడబ్ల్యూసీ, హైడ్రాలజీ, అంతరాష్ట్ర ఒప్పందాలు, ఇరిగేషన్ ప్లానింగ్, సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రిసెర్చ్ స్టేషన్, పర్యావరణం సహా 11 రకాల అనుమతులను తీసుకొచ్చింది. అన్ని అనుమతులు ఇచ్చాకే నిర్మాణ పనులు ప్రారంభం చాం.141 టీటీసీల నీటిని నిల్వచేసే అనేక జలశయాలు, 3 బరాజ్‌లు, అనేక ఎత్తిపోతల వల్ల విద్యు త్తు వినియోగం కోసం అవసరమైన పరిసరాల తుమ్మిడిహట్టి కన్నా కాళేశ్వరానికి ఖర్చు పెరిగింది' అని వివరించారు.

### సమగ్ర విచారణ చేయాల్సిందే..

మేడిగడ్డ బరాజ్ కుంగిపోవడంపై జ్యుడీషియల్ విచారణకు తామే డిమాండ్ చేశామని కడియం గుర్తుచేశారు. విచారణ కమిటీ వేయకుండానే ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని ప్రజలు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులే అవినీతి నిరూపించబడిన తీర్పులిచ్చేస్తే ఆ తరువాత విచారణ ఎలా జరుగుతుందో? దాని తీవ్రత ఎలా ఉంటుందో ఊహించుకోగలమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నం చేయలేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. 2016లో కాళేశ్వరానికి జాతీయ హోదా కేసీఆర్ నాయకత్వంలో ప్రధానిని కలిసిన మంత్రుల బృందంలో ఉప ముఖ్యమంత్రిగా తానూ ఉన్నానని గుర్తుచేశారు. 1954లో నాగార్జునసాగర్ ప్రాజెక్టును రూ.122 కోట్ల అంచనాతో మొదలుపెడితే పూర్తి అయ్యేనాటికి 1,200 కోట్లకు చేరిందని తెలిపారు. శ్రీరాంసాగర్‌ను 1964లో 40 కోట్లతో ప్రతిపాదిస్తే, పూర్తి కావటానికి 4,300 కోట్లకు చేరిందని చెప్పారు.మేడిగడ్డ బరాజ్ కుంగిపోవడం వెనుక నిజానిజాలు తేల్చేందుకు సమగ్ర విచారణ చేయాలని బీఆర్ఎస్ పార్టీయే మొదట డిమాండ్ చేసింది. బరాజ్ సాంకేతిక కారణాలతో కుంగిపోయిందా? మరో కారణంతో కుంగిపోయిందా? అనే విషయం విచారణలో తప్పకుండా బయటికి వస్తుంది. కానీ, ఒకవైపు చేపడతామని చెప్పి, ఆ విచారణను ప్రభావితం చేసేలా మంత్రులే మాట్లాడుతున్నారు.

## షర్మిల ఎలాంటి నిర్ణయం తీసుకున్నా, ఆమె వెంటే..



అమరావతి,మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే సంచలన వ్యాఖ్యలు చేశారు. వైతెపా అధ్యక్షురాలు షర్మిల కాంగ్రెస్‌కు వెళ్లేది నిజమైతే.. తానూ ఆమె వెంటే నడుస్తానని ఇటీవల ఎమ్మెల్యే పదవికి, వైకాపా పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన ఆళ్ల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. మంగళగిరిలో ఆయన మీడియాతో ఆయన మాట్లాడుతూ%"% తాను ఏ పార్టీలో ఉంటాననేది కాలం నిర్ణయిస్తుందన్నారు. వైసీపీకి తాను ఎంత సేవ చేశానో తనకు తెలుసన్నారు. తాను సర్వస్వం పోగొట్టుకున్నానన్నారు. తాను వైఎస్ షర్మిల వెంట నడుస్తానన్నారు. తాను వైఎస్ఆర్ కుటుంబానికి చెందిన వ్యక్తినన్నారు. షర్మిలమ్మ ఏ నిర్ణయం తీసుకున్నా ఆమె వెంట ఉంటానన్నారు. తాను షర్మిలను కలిశాను.. షర్మిల ఏ నిర్ణయం తీసుకున్నా.. అప్పుడు తన నిర్ణయం ఉంటుందన్నారు. వైసీపీకి సిద్ధాంతాలు ఉండాలన్నారు. ఎంచుకున్న అభ్యర్థులను ఒడించాలంటే ఆ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి చెయ్యాలన్నారు. మంగళగిరి ప్రజలు అభివృద్ధినీ కోరుకుంటున్నారన్నారు. రూ.1200 కోట్లతో అభివృద్ధి చేస్తామని చెప్పి రూ.120 కోట్లను మాత్రమే కేటాయించారన్నారు. 50 ఏళ్లలో జరగని అభివృద్ధి నాలుగేళ్లలో చేసి చూపించానన్నారు. మంగళగిరి అభివృద్ధికి నిధులు విడుదల కాలేదన్నారు.కాంట్రాక్టర్లు తనపై ఒత్తిడి తెచ్చినా తాను సీఎంవోకు పదే పదే వెళ్లి అడిగానన్నారు. స్వయంగా తానే 8కోట్ల వరకు బయట అప్పులు తెచ్చి కాంట్రాక్టర్లకు ఇచ్చానన్నారు. తన సొంత డబ్బుతో ఎంటీఎంసీ, దుగ్గిరాల పరిధిలో అభివృద్ధి పనులు చేశామన్నారు. లోకేష్ ను ఓడించిన తనకు సహకారం అందించకపోతే ఎలా అన్నారు. తాను ఎవరిని నిందించడం లేదన్నారు. తనకు ధనుంజయ రెడ్డి చాలా సార్లు మేసేజీలు పెట్టారు.. నిధులు మంజూరు చేస్తానన్నారు. ఎన్నికలు దగ్గరకు వచ్చినా.. ఎప్పుడు నిధులు మంజూరు చేస్తారని అన్నారు. రాజీనామా ఆమోదించకపోవడం అనేది వాళ్ళ ఇష్టమన్నారు. తాను స్పీకర్ ఫార్మాట్ లో రాజీనామా ఇచ్చానన్నారు.మంగళగిరి ప్రజలకు తాను దూరంగా ఉండనన్నారు. ఎవరు గెలవాలి అనేది ప్రజలు నిర్ణయిస్తారన్నారు. తాను ఏ పార్టీలో చేరినా ఆరోజు తన నిర్ణయం చెప్తానన్నారు. ఉంటే వైసీపీలో ఉంటానని చెప్పా.. ఇప్పుడు వైసీపీ వీడానన్నారు. తాను చేసిన వ్యాఖ్యలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. చాలా మంది తనను పార్టీలోకి రావాలని ఆహ్వానించారన్నారు. తాను వైఎస్ కుటుంబంతో ఉన్నానని.. ఉంటానని చెప్పారు. చంద్రబాబుపై వేసిన కేసులపై న్యాయ పోరాటం చేస్తానన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో కూడా కేసును వెనక్కి తీసుకోనని చెప్పారు. రేవంత్ కాంగ్రెస్ లో ఉన్నా.. షర్మిల కాంగ్రెస్ లోకి వచ్చినా తన పోరాటం ఆగదన్నారు. సీఎం అయితే రేవంత్ రెడ్డి ఏమైనా గొప్పా.. తప్పు ఎవ్వరూ చేసినా తప్పేనన్నారు. వైసీపీ ప్రభుత్వం తప్పు చేస్తే వాటిపై కేసులు వేసేందుకు అయినా వెనకాడనన్నారు. తప్పులు ఎవరు చేశారు అనేది న్యాయ స్థానాలు తేలుస్తాయన్నారు. తాను లేకపోయినా మంగళగిరి అభివృద్ధి ఆగదన్నారు. తనకు జగన్ టికెట్ ఇవ్వలేదని తాను పార్టీని వీడలేదన్నారు. తనకు, చిరంజీవికి, జగన్ కు మధ్య ఏమి జరిగింది అనేది తమ అందరికీ తెలుసని, తాను టికెట్ లేదని పార్టీని వీడలేదని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) తెలిపారు.

## తెలంగాణ తెలుగుదేశంలోపార్టీ కోసం పనిచేసే సారథి ఎవరు?

హైదరాబాద్,తెలంగాణలో తెలుగుదేశం పరిస్థితి ఏంటి? ఇక్కడ తెలుగుదేశం ఉన్నా నాయకులు లేరన్నది కళ్ళకు కనిపిస్తున్న సత్యం. తెలంగాణలో తెలుగు దేశం కార్యకర్తలకు కొదవ లేదు. ఆంధ్రా సెటిలర్లతో పాటు తెలంగాణ ప్రజలలో కూడా తెలుగుదేశంపై అభిమానం ఏ మాత్రం తగ్గలేదు. చెక్కుచెదరకుండా అలాగే ఉంది. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ సమాజం పక్క పార్టీల వైపు చూడాల్సి వచ్చింది కానీ.. అవసరమైతే ఇప్పుడైనా తెలుగుదేశం జెండా చేత పట్టేందుకు అభిమానులు సిద్ధంగా ఉన్నారు. నేటికీ చెక్కు చెదరకుండా గ్రామ గ్రామాన కనిపిస్తున్న తెలుగుదేశం జెండా దిమ్మలే అందుకు నిదర్శనం. పదేళ్లుగా తెలుగుదేశం ఇక్కడ యాక్టివ్ లేకపోయినా ప్రతి ఏడాది జెండా దిమ్మకి రంగులేసి, జెండా ఎగరేసి పండగ జరిపే అభిమానం మాత్రం కనిపిస్తుంది. తాజాగా జరిగిన ఎన్నికలలో కూడా తెలుగుదేశం జెండాలు రెపరెపలాడాయి. తెలంగాణలో పోటీచేసిన అన్ని పార్టీలూ తెలుగుదేశం జెండా చేతబట్టాల్సిన పరిస్థితి కనిపించింది. మరి ఇంతటి అభిమానం ఉన్న పార్టీకి అధ్యక్షుడు ఎవరు? ఇదే ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో సగటు తెలుగుదేశం అభిమానిని వేధిస్తున్న ప్రశ్న. బలమైన కార్యకర్తలున్న తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో చెప్పుకోదగ్గ నేతలు లేరు. కానీ ఉన్న వారిలో నేనంటే నేను అధ్యక్షుడిని కావాలంటూ పరితపించేవారు ఎక్కువయ్యారు. ఇక్కడ తెలుగుదేశంలో ఉన్నదే పదిమంది నేతలు కాగా.. వారిలో రాష్ట్రస్థాయి ఉన్న నేతలు ఇద్దరు ముగ్గురు ఉన్నారు. కానీ, ఉన్న వారిలో ఒకరిద్దరు మినహా అందరూ అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్నారు. ఇంకా చెప్పాలంటే పట్టుమని పక్కన నలుగురు కార్యకర్తలు, అనుచరులు లేకపోయినా తమను తాము నాయకులుగా చెప్పుకుంటూ అధ్యక్ష పదవి కోసం అర్రులు చాస్తూ పైరవీలు చేస్తున్నారు. ఇంకొందరైతే పక్క రాష్ట్రంలో ఉంటూ కూడా తెలంగాణ రాష్ట్ర టీడీపీకి అధ్యక్ష పదవి కోసం ఆశపడుతున్నారు. మరి అందరూ పల్లకి ఎక్కాలంటే మోసే వారెవరన్నది ఏ మాత్రం ఆలోచన చేయడం లేదు. కనీసం వారి స్థాయి కూడా ఆలోచించకుండా కొందరు అధ్యక్ష హోదా కోసం పరితపిస్తున్నారు. వీరిని చూస్తే రాష్ట్ర స్థాయి అధ్యక్ష పదవి అంటే అంత చులకన అయిపోయిందా అనిపించకమానదు. రాష్ట్ర స్థాయి పదవి అంటే కాస్త అర్థబలం, అంగబలం ఉండాలి. ఒక్కోసారి అధిష్టానంతో కూడా సొంత నిధులు ఖర్చు చేసి పార్టీని బలోపేతం చేయాలి. కానీ, ఇప్పుడు పదవికి పోటీ పడేవారిలో చాలామంది కార్యకర్తలను పోషించే స్థోమత కూడా లేని వారు. పోనీ కార్యకర్తలలో మంచి పేరు, పరిచయాలు అయినా ఉన్నాయా అంటే అదీ లేదు. మరి ఏమి చూసుకొని వారు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారన్నది



సగటు కార్యకర్తను వేధిస్తుంది. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి ఖాళీ అయి రెండు నెలలు కావస్తోంది. కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామా చేసి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నాక తర్వాత ఇప్పటి వరకూ ఆ పదవిని భర్తీ చేయలేదు. జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఉండటం, తెలంగాణ ఎన్నికలలో పోటీకి దూరంగా ఉండటంతో రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికపై అంత హైరానా పడాల్సిన అవసరం కూడా రాలేదు. కానీ, ఏపీలో సాధారణ ఎన్నికలతో పాటు తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. ఆ సమయంలో పార్టీ పెద్దల ఫోకస్ ఏపీ మీదనే కనుక ఈలోగా తెలంగాణ అధ్యక్షుడి నియామకం పూర్తి చేసి పార్టీని అంతటితో ఇక్కడ క్రియాశీలకంగా చేయవలసి ఉంది. దీంతో ఈసారి తెలంగాణ తెలుగుదేశం కోసం బరిలో నిలిచే నాయకులు ఎవరు? పార్టీ కోసం వెన్నంటి నిలిచే నాయకుడు ఎవరు? అన్నది ఆసక్తిగా మారింది. కొన్నాళ్ళుగా ఇక్కడ పార్టీని మోసం చేస్తూ, పక్క పార్టీ తీర్థం పుచ్చుకుంటున్న నాయకులే దొరికారు. అయితే, ఈసారి ఇలాంటి వారి పట్ల చంద్రబాబు అప్రమత్తంగా ఉంటూ అధ్యక్షుడి నియామకంలో జాప్యం కనిపిస్తోంది. మరి ఈసారి అయినా సమర్థమైన నాయకుడికి బాధ్యతలు అప్పగిస్తే ఇక్కడ మళ్ళీ పార్టీకి పూర్వ వైభవం వస్తుంది. ముఖ్యంగా పక్క పార్టీల నుంచి వచ్చిన వారికి, పార్టీలో ఉంటూ ఇతర పార్టీలో సత్సంబంధాలు ఏర్పరచుకున్న వారికి, పట్టుమని పదిమంది కార్యకర్తలను కూడా పోగు చేయలేని వారికి, వివాదాలకు కేరాఫ్‌గా నిలిచే వారికి, ఆవేశపరులకు, సోషల్ మీడియా స్టార్లకు, కాకుండా నిజమైన పార్టీ విధేయులకు అధ్యక్ష హోదా ఇవ్వాల్సి ఉంది. మరి కార్యకర్తల ఆవేదన అర్థం చేసుకునే నాయకులు ఎవరో.. వారిని ఎప్పుడు నియమిస్తారో చూడాలి.

## ఉమ్మడి ఆదిలాబాద్‌లో పడిపోయిన ఉష్ణోగ్రతలు..



హైదరాబాద్: ఉమ్మడి ఆదిలాబాద్ (ఆదిలాబాద్) జిల్లాలో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపోతున్నాయి. ఈ ఏజెన్సీ ప్రాంతాలు చలికి గజగజ (శీతల వాతావరణం) వణికిపోతున్నాయి. ఉదయం 8 దాటినా జనాలు ఇండ్లలోకి రావాలంటే భయపడుతున్నారు. పొగమంచు కురుస్త భీకర వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. కుమ్రం భీం నిర్దేశిత సిర్‌పూర్‌లో అతితక్కువగా 10.5 డిగ్రీలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా సోనాలలో 10.8 డిగ్రీలు, నిర్మల్ జిల్లా జామ్‌లో 12.6, మంచిర్యాల జిల్లా నెన్నెల్లో 13.5 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.కాగా, రాష్ట్రాన్ని చలిపులి వణికిస్తున్నది. రోజురోజుకు మంటలు పడిపోతుంటే చలితీవ్రత కోసం పెరుగుతున్నది. సూర్యుడు వచ్చినప్పటికీ మంచు దుప్పటి వదలడంలేదు. రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఖమ్మం, నల్లగొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జిల్లాలకు అలర్ట్ జారీచేసింది. పొగమంచు కారణంగా సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్-ముంబై జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న బస్సును మరో బస్సు ఢీకొట్టింది. ఈ నేపథ్యంలో ప్రయాణికులు గాయపడ్డారు.

## రాజధాని లేని రాష్ట్రంగా..

విజయవాడ,అనుకున్నట్లుగానే ఎపి ఐదేళ్ల పాటు రాజధాని లేకుండా చరిత్రలో నిలిచిపోయింది. అటు వైజాగ్ కాకుండా..ఇటు మూడు రాజధానులు కూడా లేకుండా పోయింది. రాయలసీమ ప్రజలు కేవలం హైకోర్టును మాత్రమే కోరుకోవడం లేదని పలు సందర్భాల్లో వెల్లడయ్యింది. మద్రాస్ నుంచి విడవడ్డప్పుడు కర్నూలును తాత్కాలిక రాజధాని చేసిమోసం చేశారని, పూర్తిస్థాయి రాజధాని చేసివుంటే బాగుండేదన్న అభిప్రాయం నేటికీ ఉంది. కర్నూలులోనే రాజధాని ఎందుకు ఉండకూడదన్న భావనలో సీమప్రజలు ఉన్నారు. తొలి ఆంధ్రాకు కర్నూలు రాజధానిగా ఉన్నదందున ఇప్పుడు వివాదాల నేపథ్యంలో ఇక్కడే రాజధాని రావాలన్న డిమాండ్ వచ్చింది. అయితే ఐదేళ్ల పుణ్యకాలం గడచిపోతున్నది. మూడు రాజధానుల పేరుతో మభ్య పెట్టే బదులు శ్రీబాగ్ ఒడంబడిక మేరకు కర్నూలును పూర్తిస్థాయి రాజధానిగా చేసివుంటే సీమ అభివృద్ధికి బాటలు పడేవి. లేదా వైజాగ్‌ను రాజధాని చేసినా ఈపాటికి అక్కడా అభివృద్ధి జరిగివుండేది. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి కర్నూలు రాజధాని అయింది. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడడంతో హైదరాబాద్ రాజధాని నగరమైంది. అప్పుడెలాగూ సాధ్యం కాలేదు కనక మళ్లీ కర్నూలుకు రాజధాని భాగ్యం కలిగించడం ద్వారా విశాల ప్రయోజనం చేకూర్చాలన్న డిమాండ్ వచ్చింది. దీంతో వెనకబాటు నిర్మూలన జరుగుతుందని ఆశిస్తున్నారు. సీమ నాయకులు అనేకులు తాజాగా చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే ప్రజల మనోగతం అర్థం చేసుకోవచ్చు. విశాలాంధ్ర రాష్ట్రంగా అరవై యేళ్ళకు పైగా కొనసాగిన ఆంధ్రప్రదేశ్ విభజనతో తెలుగునేల రెండుగా విడిపోయాక కర్నూలు వాసుల్లో మళ్లీ పాత డిమాండ్ తెరపైకి వచ్చింది. కేవలం హైకోర్టు ఏర్పాటుతో తమను మరోమారు మభ్యపెట్టే ప్రయత్నాల పట్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోస్తాంధ్రలోని తొమ్మిది జిల్లాలు, రాయలసీమలోని నాలుగు జిల్లాలు ఉన్నాయి. సమైక్యాంధ్ర ఉద్యమం జరిగిన రోజుల్లో రాయలసీమ ప్రజలు తమ సొంత లాభాల గురించి ఏ మాత్రం ఆలోచించలేదు. తెలుగు ప్రజలంతా సమైక్యంగా ఉంటూ వెనుక బడిన ప్రాంతాలు అభివృద్ధి చెందాలని ఉద్యమించారు. సీమ ప్రయోజనాల కోసం గొంతెత్తి ఉంటే సీమ వాసులకు ఈ దుస్థితి ఉండేది కాదు. పోలవరం లాగా రాయలసీమ డిమాండ్లన్నీ విభజన బిల్లులోనే అధికారికంగా వచ్చి ఉండేవి. రాజధాని, సాగు జలాలు, పరిశ్రమలు, విద్యా సంస్థలు, మౌలిక వసతులు తదితర అనేక అంశాలపై వారు ఇంతకాలం మౌనంగా ఉన్నారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. రాయలసీమలోనే రాజధాని అంటూ గళం విప్పుతున్నారు. కాదంటే ప్రత్యేక సీయమ అన్న నినాదాం కూడా వచ్చింది. నీరు, భూమి, అటవీ ప్రాంత వినియోగం, సహజ వనరులు, రాబోయే రోజుల్లో పట్టణ అభివృద్ధికి గల అవకాశాలు, రవాణా సౌకర్యాలు, ఇతర ప్రాంతాలతో అనుసంధానం తదితర అంశాలను వీరు ప్రస్తావిస్తున్నారు. రాజధాని నిర్మించే ప్రాంతంలో మనుగడలో ఉండే వ్యవసాయ క్షేత్రాలకు నష్టం వాటిల్ల కుండా, ప్రకృతి వైపరీత్యాల ప్రభావాలకు గురికాకుండా, పర్యావరణానికి హానికరం కాకుండా ఉండేలా అవకాశాలు సీమలోనే ఎక్కువన్న బావన ఉంది. కేవలం భౌతిక, సాంకేతికమైన అంశాల ఆధారంగానేకాక, చారిత్రక, ప్రాంతీయ తదితర సామాజిక అంశాల ఆధారంగా కూడా రాజధాని ఎంపిక జరిగితే మంచిదని అంటున్నారు. తుంగభద్ర, కృష్ణా జలాల నుంచి రాయలసీమలోని ఏ ప్రాంతానికైనా, తాగు, సాగునీటిని ఎంతైనా సరఫరా చేయవచ్చు. సీమ భూభాగంలో పాతికవంతు ఉన్న అటవీప్రాంతాల్ని వినియోగించు కోవచ్చు. సాగులోని వ్యవసాయ భూములకు ఏ మాత్రం నష్టం వాటిల్ల కుండా ఎవరికీ ఇబ్బంది లేకుండానే ప్రైవేటు, ప్రభుత్వ భూములను వేల ఎకరాలు సేకరించవచ్చు. బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాల మధ్యన మరో మహానగరంగా రాజధానిని విస్తరింపజేయవచ్చని ఈ ప్రాంత నేతల డిమాండ్‌గా ఉంది. విజయవాడ పరిసర ప్రాంతాల్లో అత్యంత ప్రమాదకర భూకంపాలు రావటానికి అవకాశాలు ఉన్నాయని భూగర్భ శాస్త్ర నివేదికలు చెబుతున్నాయి. అలాంటి చోట రాజధాని నిర్మించి బిక్కుబిక్కు మంటూ బతుకీడ్చటం కంటే కర్నూలు అందుకు తగిన నేల అని స్థానిక నేతలు వాదిస్తున్నారు. శ్రీ బాగ్ ఒడంబడిక మేరకు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడితే రాయలసీమలో రాజధాని కృష్ణ, తుంగభద్ర జలాల్లో ప్రధానవాటా, విశ్వవిద్యాలయాలు, శాసనసభలో సమప్రాధాన్యం తదితర అనేక అంశాలపై ఆంధ్ర రాయలసీమ పెద్ద మనుషుల మధ్య పరస్పర నమ్మకం, విశ్వాసం ఆధారంగా ఒప్పందం జరిగింది.

## సిబ్బంది కొరత..

కరీంనగర్,అటవీ విస్తీర్ణం పెంచడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమం పెద్దగా లబ్ది చేకూ÷–చలేదు. అలాగే అడవుల రక్షణకు చర్యలు చేపట్టినా సత్ఫలితాలు ఇవ్వలేదు. వనాలను పెంచాలన్న లక్ష్యంతో ఇందుకు సంబంధించి అటవీ శాఖ ఆధ్వర్యంలో నర్సరీల ఏర్పాటులో అవినీతి చోటుచేసుకుంది. రోవైపు ఉన్న అడవులను రక్షించుకోవడం, సామాజిక వనాల పెంపకం, అన్నీ అటవీశాఖ పరిధిలోనే ఉంటాయి. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అతి తక్కువ అటవీ భాగం ఉన్న కరీంనగర్‌కు ఒక జిల్లా స్థాయి అధికారి, సిబ్బంది పూర్తి స్థాయిలో విధులు నిర్వహించాల్సిన అవసరం ఉంది. అలాగే ఉండాల్సిన దానిలో సగమే అటవీ విస్తీర్ణం ఉన్న రాజన్న సిరిసిల్ల జిల్లాకు పూర్తి స్థాయి అధికారి, సిబ్బంది ఉండాలి.అప్పుడే ఇక్కడ వన విస్తీర్ణం పెంచడం, అక్కడ ఉన్న దానిని కాపాడుకోవడం.. సాధ్యమవుతుంది. నూతన ఠాణాలకు ఇతర ఠాణాల సిబ్బందిని పంపడంతో ఆయా ఠాణాల్లోనూ సిబ్బంది కొరత ప్రభావం పడుతోంది. నూతన నియామకాలు అయితేనే ఈ కొరత తీరే పరిస్థితి ఉంది. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు దృష్టి సారిస్తేనే ఈ ఖాళీల భర్తీ సాధ్యమవుతుంది. జిల్లాల విభజన అనంతరం మిగిలిన కరీంనగర్ జిల్లాలో అత్యల్పంగా కేవలం 3.47 శాతం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 18.78 శాతం విస్తీర్ణంలో అటవీ భాగం ఉంది. సాధారణంగా జిల్లా విస్తీర్ణంలో 33 శాతం అటవీ భాగం ఉండాలి. కరీంనగర్ జిల్లా పరిధిలో గిరిజన జనాభా తక్కువగానే ఉన్నా రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లా పరిధిలో పెద్ద సంఖ్యలోనే గిరిజనులున్నారు. దీనికి తగ్గట్లుగా సిబ్బందిని నియమించి ముందుకు సాగితేనే అడవుల రక్షణ,పెంపకం సాధ్యమవుతుందని అంటున్నారు.

### ఎన్నికల సంవత్సరం వేళ పెట్రో ధరలు తగ్గించే యోచన ?

న్యూఢిల్లీ, వాహన చోదకులకు గుడ్ న్యూస్. ఇంధన ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. 2024లో లోక్‌సభ ఎన్నికలు రానున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికలకు ముందే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉంది. ఇంధన ధరల్లో భారీ కోత ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. పెట్రోల్ ధరపై రూ.10 వరకూ తగ్గే అవకాశం ఉందని వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. మే 2022లో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీని లీటరుకు వరుసగా రూ.8, రూ.6 తగ్గించింది. ప్రస్తుతం ఢిల్లీలో లీటర్ పెట్రోల్ రూ.96.72కు విక్రయిస్తుండగా, డీజిల్ రూ.89.62గా ఉంది. ముంబైలో లీటరు పెట్రోల్ రూ.106.31, డీజిల్ రూ.94.27గా ఉంది. రాజ్యసభలో ఓ ప్రశ్నకు సమాధానంగా.. పెట్రోలియం శాఖ మంత్రి చమురు ధరలను తగ్గించనున్నట్టు ప్రకటించారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు.. చమురు సంస్థలను లాభాల బాటలో నడిపించాయి. దీంతో లీటర్‌పై రూ.10 వరకూ లాభం వస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో దేశీయ చమురు సంస్థలు నష్టాల్లో ఉన్నప్పుడు కేంద్రం రాయితీలు, ఆర్థిక సాయం అందించి అండగా నిలిచింది.

# కేరళ గవర్నర్ దిక్కుమాలిన చర్యలు




న్యూఢిల్లీ,ప్రతిపక్షపాలిత రాష్ట్రాల్లోని గవర్నర్‌లు కేంద్రంలోని పాలక పార్టీ రాజకీయాలను ముందుకు తీసుకెళ్లే సాధనలుగా ఉన్నారు. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, అభివద్ధి కార్యక్రమాలు నెరవేరకుండా ఇబ్బందులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారు.కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ పాత్ర తీవ్ర విఘాతం కలిగించేదిగానూ, అసహ్యకరంగానూ ఉంది. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన ఎనిమిది బిల్లులను ఆయన ఆమోదం తెలపడం కానీ, బిల్లులను పున్ణ పరిశీలన కోసం తిరిగి పంపడం కానీ చేయకుండా అలానే తొక్కిపెట్టి ఉంచుతున్నారు. వీటిలో రెండు బిల్లులను రెండేళ్లుగా ఆయన వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను తొక్కిపట్టుకు కూర్చొన్న పంజాబ్ గవర్నర్ నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణ, గవర్నర్‌కు అలాంటి హక్కు లేదని స్పష్టం చేసింది.ఇదే అంశంపై కేరళ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు, ఒక నివేదిక అందించింది రాజ్‌భవన్ కార్యదర్శిని ఆదేశించింది. ఇంతలో గవర్నరు ఒక బిల్లుకు ఆమోదం తెలిపి, మిగిలిన ఏడు బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 300 ప్రకారం, కొన్ని బిల్లులను మాత్రమే రాష్ట్రపతికి పంపవచ్చు కాబట్టి ఇది ఒక మోసపూరిత చర్య. ఈ బిల్లులను రాష్ట్రపతికి పంపడం ద్వారా, వాటిని శాశ్వతంగా పాతర వేయడానికి వీలు కల్పించడమే. రాష్ట్రపతికి నివేదించిన బిల్లులకు మోక్షం ఎప్పుడు లభిస్తుందో తెలీదు. దీనికి సంబంధించి రాజ్యాంగంలో నిర్దిష్ట కాలపరిమితి ఏదీ కారణంగా వాటిని నిరవధికంగా నిలిపివేయవచ్చు.ఇటువంటి చర్యల ద్వారా అసెంబ్లీ శాసన నిర్మాణ అధికారాలను అడ్డుకోవడంతో పాటు, ఖాన్ ఇప్పుడు ఆరెస్సెస్– బిజెపి సిబ్బందితో విశ్వవిద్యాలయ నిర్ణయాధికార సంస్థలను నింపేందుకు బరితెగించారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ హోదాలో గవర్నర్ విశ్వవిద్యాలయ సెనెట్‌లో నిర్దిష్ట సంఖ్యలో నామినేటెడ్ సీట్లను భర్తీ చేయాలి. కేరళ యూనివర్శిటీ విషయానికి వస్తే, 23 మంది నామినేటెడ్ సభ్యులలో, 17 మందిని ఛాన్సలర్, ఆరుగురిని రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేసింది. 17 నామినేటెడ్ సీట్లలో ఇద్దరు హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, నలుగురు ప్రతిభావంతులైన విద్యార్థులు, పరిశోధనా సంస్థల ప్రతినిధులు, సాంస్కతిక సంస్థలు, మీడియాకు చెందినవారు ఉన్నారు. సాధారణంగా, ప్రతిపాదనలను విశ్వవిద్యాలయం పంపుతుంది. అలా వచ్చిన జాబితాను ఛాన్సలర్ ఆమోదిస్తారు. ఈ విషయంలో యూనివర్సిటీలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులనే వర్శిటీ అధికారులు ప్రతిపాదించడం జరిగింది.అయితే, ఈ కేసులో ఛాన్సలర్‌గా, అన్ని సంప్రదాయాలు, ప్రజాస్వామిక నిబంధనలను గవర్నరు తుంగలో తొక్కారు. యూనివర్శిటీ ప్రతిపాదించిన పేర్లను తిరస్కరిస్తూ, ఇద్దరు మినహా మిగిలిన అన్ని సెనెట్‌లను సంఘ్ పరివార్‌కు చెందిన వ్యక్తులతో నింపారు. గవర్నర్ నామినేట్ చేసిన వారిలో ఆరెస్సెస్ అధ్యాపక పరిషత్ ఆఫీస్ బేరర్లు అయిన ఉపాధ్యాయులు ఉన్నారు. పాత్రికేయులు, క్రీడలు, న్యాయవాదులు, సాంస్కతిక వ్యవహారాల కేటగిరీలలో కూడా ఆరెస్సెస్, బిజెపికి చెందిన పురుషులు, మహిళలను నియమించారు. మరీ దారుణమైన విషయమేమిటంటే హ్యూమానిటీస్, సైన్స్, ఆర్ట్స్, స్పోర్ట్స్ విభాగంలో మెరిట్ ప్రాతిపదికన యూనివర్సిటీ ఎంపిక చేసి పంపిన నలుగురు విద్యార్థుల స్థానంలో ఆరెస్సెస్ అనుబంధ విద్యార్థి ఎబివిపికి చెందిన నలుగురు విద్యార్థులను గవర్నరు నామినేట్ చేయడం.కాలికట్ యూనివర్శిటీ సెనెట్‌కు కూడా అదే పద్ధతిలో నామినేట్ చేశారు. ఇక్కడ కూడా ఆరెస్సెస్, బిజెపికి చెందిన వారే నామినేట్ అయ్యారు.కేరళలోని ఉన్నత విద్యాసంస్థలను కాషాయీకరించేందుకు గవర్నరు ఈ విధంగా బరితెగించడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), యువజన, ఉపాధ్యాయ సంఘాలు, లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ తీవ్రంగా నిరసించాయి. కాలేజీలు, యూనివర్సిటీ క్యాంపస్‌లలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన విద్యార్థుల ఆందోళనలు ఉధృతమయ్యాయి. నలుగురు ఎబివిపి విద్యార్థులను సెనెట్‌కు ఎంపిక చేసిన గవర్నరు చర్యపై హైకోర్టు ఇప్పటికే స్టే విధించింది.విద్యార్థుల నుంచి పెద్దయెత్తున నిరసనలు వ్యక్తమవడంపై గవర్నర్ అసహనంతో రగిలిపోయారు. తన దురుసు ప్రవర్తనతో ఘర్షణలు సృష్టించేందుకు యత్నించారు. ఆర్ఎస్ఎస్ ప్రాయోజిత ట్రస్ట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు కాలికట్ యూనివర్సిటీని సందర్శిస్తానని ఆయన ప్రకటించారు. ప్రభుత్వ అతిథి గహంలో కాకుండా క్యాంపస్‌లోని యూనివర్సిటీ గెస్ట్‌హౌస్‌లో బస చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. విద్యార్థులు నిరసన తెలిపితే వారిని ముఖ్యమంత్రి పంపిన క్రిమినల్స్' అంటూ వారిని దుర్భాషలాడనారంభించారు.గెస్ట్ హౌస్‌లో బిజెపి నేతలతో సమావేశమైన అనంతరం ఆయన రాజ్‌భవన్ ద్వారా ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు, అందులో "రాష్ట్రంలో రాజ్యాంగ నిర్వహణ పతనానికి ఇది నాంది" అని పేర్కొన్నారు. కొద్దిరోజుల క్రితం ఆయన రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీని ప్రకటించిన విషయం గురించి మాట్లాడారు.ఉన్నత విద్యను కాషాయీకరించేందుకు గవర్నరు చేస్తున్న యత్నాలకు వ్యతిరేకంగా భారతీయ విద్యార్థి ఫెడరేషన్, ఇతర ప్రజాస్వామిక సంస్థలు నిరంతర పోరాటం సాగిస్తుండగా, కాంగ్రెస్, దాని అనుబంధ విద్యార్థి సంఘం అత్యంత గర్హనీయమైన వైఖరిని తీసుకుంది. నామినేటెడ్ సీట్లను ఆర్ఎస్ఎస్‌తో భర్తీ చేసిన గవర్నర్ చర్య తప్పు అని కేరళ స్టూడెంట్స్ యూనియన్ (కెఎస్‌యు) కానీ, కాంగ్రెస్ పార్టీ కానీ ఇప్పటివరకు ఖండించిన పాపాన పోలేదు.ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ప్రవర్తన రాజ్యాంగబద్ధమైన ఆ పదవిలో ఉండే వ్యక్తి పాటించాల్సిన నియమ నిబంధనలను ఉల్లంఘించేదిగా ఉంది. ముఖ్యమంత్రిపైనా, రాష్ట్ర ప్రభుత్వంపైనా ఆయన చేస్తున్న బెదిరింపులు, దూషణలను కేరళ ప్రజలు సహించారు. గవర్నర్ దిక్కుమాలిన చర్యలను ఉపయోగించుకుని రాష్ట్రంలో తన స్థాయిని పెంచుకోవచ్చని భావించే భాజపా కంటే దారుణమైన పొరపాటు ఇంకొకటి ఉండదు.

# రేషన్ కార్డు ఉంటేనే రైతుభరోసా?

హైదరాబాద్,తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుభరోసాపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఈ స్కీం అర్హుల విషయంలో కొత్త నిబంధనలు తెస్తు న్నట్టు సమాచారం. రేషన్ కార్డు ఉంటేనే రైతుభరోసా అందనుందా అనే చర్చ జరుగుతోంది. అలా గే, పెట్టుబడి సాయానికి పరిమితి విధించే దిశగా కాంగ్రెస్ సర్కారు అడుగులు వేస్తోందా అనేది కూ డా ప్రశ్న. రైతుభరోసాకు రేషన్ కార్డును లింక్ చేసే దిశగా చర్యలు చేపట్టడమే అందుకు కారణం. ప్రస్తుతం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 'గ్యారెంటీ' దరఖాస్తులకు రేషన్ కార్డు ప్రతిని జత చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అంటే తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు మాత్రమే గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంది. దాని ప్రకారమే దరఖాస్తులో రేషన్ కార్డు నంబర్, రైతుభరోసా కాలమ్ ఉన్నాయి. దీన్ని బట్టే పెట్టుబడిసాయానికి, రేషన్ కార్డుకు లింక్ చేస్తారన్న అనుమానాలు మరింత బలపడుతున్నాయి. సాధారణంగా ప్రతిసారి సీజన్‌కు ముందుకు కొత్త రైతులు ఎవరైనా ఉంటే వారి నుంచి ఆయా ఏఈవోలు దరఖాస్తులు స్వీకరించి వారి పేర్లను రైతుబంధు జాబితాలో చేర్చుతారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసాకు కొత్త రైతుల ఎంపికను ప్రత్యేకంగా రేషన్ కార్డుతో సంబంధం ఉన్నటువంటి గ్యారెంటీల దరఖాస్తులో చేర్చింది. ఇది ఏ మేరకు సక్సెస్ అవు తుందో పరిశీలించాక ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నదని తెలిసింది. ఆహార భద్రత నిబం ధనల ప్రకారం తెల్ల రేషన్‌కార్డు పొందాలంటే తడి భూమి 3.5 ఎకరాల వరకు, మెట్ట భూమి 7.5 ఎకరాల వరకు ఉండాలి. అంటే ప్రస్తుతం తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉన్నవారికి గరిష్ఠంగా 7.5 ఎకరాల వరకు భూమి ఉంటుంది. దీంతో రైతుభరోసాకు తెల్ల రేషన్‌కార్డును లింక్ చేస్తే 7.5 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులు మాత్రమే పెట్టుబడి సాయానికి అర్హులు అయ్యే అవకాశం ఉంటుంది. ప్రభు త్వం కూడా రేషన్‌కార్డు నిబంధనలకు కాస్త అటుఇటుగా భూ పరిమితి పెట్టాలని భావిస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుతం రైతుబంధులో సుమారు 70 లక్షల మంది రైతులు ఉండగా, 1.52 కోట్ల ఎకరాల భూమి ఉంది. ఇందులో 8 నుంచి 54 ఎకరాల వరకు సుమారు 3 లక్షల మంది రైతులు ఉన్నారు. వీరి వద్ద 26 లక్షల ఎకరాల భూమి ఉన్నది. వీరికి సుమారు రూ.13 కోట్ల వరకు రైతుబంధు అందు తున్నది. అయితే 8 ఎకరాల్లోపు రైతుల్లోనూ రేషన్‌కార్డు లేని రైతులు చాలా మంది ఉన్నారు. ఇప్పుడు




వారు రేషన్‌కార్డు లేకపోతే రైతుభరోసా ఇవ్వరా? అని ఆందోళన చెందుతున్నారు.ప్పటికే సీఎం, మంత్రుల సంకేతాలు తొలి నుంచి కాంగ్రెస్ పార్టీ రైతుభరోసాలో భూ పరిమితికి మద్దతుగానే తన వైఖరిని వెల్లడించింది. అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే ఆ పార్టీ మంత్రి సీతక్క, సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రైతుభరోసా పరిమితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. పెద్ద పెద్ద భూస్వాములకు, పాడుపడ్డ భూములకు రైతుబంధు ఇస్తున్నారని, దీన్ని కచ్చితంగా సవరిస్తామని స్పష్టం చేశారు. గ్యారెంటీల దరఖాస్తు ఆవిష్కరణ సందర్భంగానూ రైతుభరోసా పరిమితిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించటంతో దీనిపై జోరుగా చర్చ జరుగుతున్నది. అయితే ఈ యాసంగి సీజన్‌కు నిబంధనల్లో మార్పులు చేర్పులకు సమయం లేకపోవటంతో ఈసారికి పాత పద్ధతిలోనే రైతుబంధు పంపిణీ చేస్తోంది.. వానకాలం సీజన్ నాటికి భారీ మార్పులు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు కింద ఏటా ఎకరానికి రూ.10 వేలు ఇవ్వగా కాంగ్రెస్ పార్టీ రైతుభరోసా కింద రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఇది అమలు చేయడం ద్వారా ప్రభుత్వంపై ఏటా అదనంగా రూ.7,500 కోట్ల ఆర్థిక భారం పడుతుంది. అంటే ప్రస్తుతం ఏటా రూ.15 వేల కోట్లు అవసరం అవుతుండగా, ఇక నుంచి రూ.22,500 కోట్లు అవసరం కానున్నాయి. అయితే ఇంత ఆర్థిక భారం మోయడం ప్రభుత్వానికి ఇబ్బందికరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి..

# గుండెపోటుతో కుప్పకూలిన రైతు

హైదరాబాద్, పొలం పనులు చేస్తుండగా ఓ రైతు గుండెపోటుతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో జరిగింది. తంగళ్లపల్లికి చెందిన ఒగ్గు మల్లేశం (55) అనే రైతు రోజూ మాదిరిగానే వ్యవసాయం నిమిత్తం తన పొలానికి వెళ్లాడు. అక్కడ పొలం పనులు చేస్తుండగా ఛాతీలో నొప్పి రావడంతో ఒక్కసారిగా కుప్పకూలాడు.వెంటనే అక్కడున్న స్థానికులు గమనించి మల్లేశం కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని స్థానికుల సహాయంతో సమీపంలోని దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మల్లేశం మృతి చెందినట్టు ధ్రువీకరించారు. కాగా మృతుడికి భార్య పద్మ, ముగ్గురు కూతుళ్లు మౌనిక, సుష్మిత, రశ్మిత ఉన్నారు. వీరిలో చిన్న కూతురు రశ్మిత గతంలో ఆత్మహత్య చేసుకుని తనువు చాలించింది. ఓ ఆకతాయి ప్రేమ వేధింపులు తాళలేక ఆమె మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మల్లేశంకి చెందిన గొర్రెలు, మేకలు కూడా గతంలో పిడుగు పడటంతో మృత్యువాత పడ్డాయి. ఇంటి పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపించింది. టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా ఇప్పటికీ పలు గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. కనీస బస్సు సౌకర్యాలు కూడా లేక మారుమూల గ్రామాలు అల్లాడిపోతున్నాయి. తాజాగా నిండు గర్భిణీ అయిన ఓ గిరిజన మహిళ ఆసుపత్రికి చేరేమార్గం లేక అష్టకష్టాలు పడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో మారుమూల రాళ్లాపురం అటవీ గ్రామానికి చెందిన నిండు గర్భిణి పొడియం పార్వతికి బుధవారం రాత్రి 11 గంటల సమయంలో పురిటి నొప్పులు వచ్చాయి. దీంతొా ఆమె కుటుంబ సభ్యులు నిశీధిలోనే మంచంపై పార్వతిని కాలి నడకన రాళ్లాపురం నుంచి అడవిలో ప్రాజెక్టు సమీపంలోని 3 కి.మీ మేర ఉన్న ప్రధాన రహదారికి మోసుకొచ్చారు. అనంతరం ఆటోలో ఆమెను చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో గర్భిణికి వైద్యులు ప్రసవం చేయగా పాపకు

## అమరావతి ఆందోళనలకు కాలం చెల్లు

అమరావతి, రాజధాని రైతుల ఆందోళనలను పట్టించుకోకుండా గత ఐదేళ్లుగా జగన్ పాలన సాగింది. మందడం, తుళ్లూరు,వెలగపూడిలో దీక్షలు కొనసాగినా..పట్టించుకోలేదు. అలాగని రాజధాని కూడా రాలేదు. విశాఖకు రాజధాని మార్చాలని అనుకున్నా లీగల్ సమస్యల కారణంగా అదీ ముందుకు సాగలేదు. ఇక మరో రెండుమూడు నెలల్లో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు రాబోతున్నాయి. ఇప్పటికిప్పుడు రాజధాని అన్నది ఇక సమస్యే కాదు. పెనుమాక, ఎర్రబాలెం, కృష్ణాయపాలెం, రాయపూడి, నేలపాడు, పెదపరిమి, తాడికొండ అడ్డరోడ్డు, 14వ మైలులో రైతులు గత నాలుగున్నరేళ్లుగా ధర్నాలు, ఆందోళనలు చేశారు. మిగతా రాజధాని గ్రామాల్లోనూ రైతుల ఆందోళనలు కొనసాగాయి. అమరావతి విషయమై వైసీపీ, తెలుగుదేశం పార్టీల మధ్య పోరాటం సాగింది. జనసేన – బీజేపీ లు కూడా అమరావతికి మద్దతు తెలిపాయి. రాజధానిని తరలించకుండా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ పెద్దలు అడ్డుకుంటారని రాష్ట్ర ప్రజలు గంపెడాశతో ఉన్నా...సాకారం కాలేదు. బిజెపి కూడా కట్టె విరగకుండా, పాము చావకుండా అన్న పద్ధతిలో కాలయాపన చేసింది. రాజధాని మార్పు అనివార్యం అని చ ఎప్పినా..మూడు రాజధానులని మాటమార్చినా ఏదీ సాకారం కాలేదు. రాజధాని ఊసులేకుండానే నాలుగున్నరేల్లుగా జగన్ ప్రభుత్వం తనపని తాను చేసుకుంటూ పోయింది. మూడురాజధానులపై ముక్కుసూటిగా వ్యవహరించినా ఫలించలేదు. అమరావతి అంటే చంద్రబాబు భూ కుంభకోణం అన్న రీతిలో వ్యవహారం సాగించారు. ఆంధ్రప్రదేశ్‌లో బలపడాలనుకున్న భారతీయ జనతా పార్టీకి అమరావతి కలిసివచ్చే అంశమే అయినా ..అది రాష్ట్ర వ్యవహారమని తేల్చేసి చేతులెత్తేసింది. దీంతో పోరాడే అవకాశాన్ని కోల్పోయింది. అమరావతి తరలింపును అడ్డుకోగలిగితే బీజేపీకి ప్రజల ఆదరణ దక్కేది. రాజధాని రైతులు మాత్రమే కాదు, ఇతర ప్రాంతాలవారు కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని బీజేపీ పెద్దలు కట్టడి చేయాలని ఆశించినా సాకాం కాలేదు. అయితే బీజేపీ నాయకులు ఈ దిశగా నిర్దుష్ట కార్యాచరణ ప్రకటించకపోవడం పట్ల ప్రజల్లో కూడా ఆ పార్టీపై నమ్మకాలు సన్నగిల్లాయి. ఇప్పటికే రెండు పర్యాయాలు ఢిల్లీ వెళ్లి వచ్చిన జనసేనాని పవన్ కల్యాణ్ అక్కడ బీజేపీ పెద్దలతో ఏమి మాట్లాడారో తెలియదు. మొత్తంమీద అంది వచ్చిన అవకాశాన్ని బీజేపీ నాయకులు చేజార్చుకుంటున్నారన్న భావన మాత్రం రాష్ట్రంలో విస్తృతంగా వ్యాపించింది. రాజధాని తరలింపు విషయంలో జగన్మోహన్ రెడ్డి సక్సెస్ అయినట్లుగానే కనిపించినా..అదికూడా సాకారం కాలేదు. విశాఖలో కార్యాలయాల తరలింపు ప్రక్రియ కూడా కుదరలేదు. దీంతో జనసేన బీజేపీ చేతులు కలిపినా ఒరిగేది ఏమీ ఉండబోదని తేలింది. రాష్ట్రంలో బీజేపీ బలపడకపోగా ఆ పార్టీతో చేయి కలిపినందుకు జనసేన కూడా ఉన్న బలాన్ని కోల్పోవచ్చు. ఇప్పటికే ఉన్న ఒక్క ఎమ్మెల్యే కూడా జారుకున్నారు. జగన్ విషయంలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా మనసులో ఏముందో మాత్రం తెలియడం లేదు. రాజధాని తరలింపునకు ఈ ఇరువురు పెద్దల ఆమోదం ఉందన్నట్టుగా వైసీపీ నాయకులు హడావిడి చేస్తూ వచ్చారు. ఇప్పుడున్న పరిస్థితులలో జనసేన ,బీజేపీ చేతులు కలిపినంత మాత్రాన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఢీ కొనలేరన్న అభిప్రాయం కూడా ఉంది. అమరావతి తరలింపు అంశాన్ని ఆధారంగా చేసుకుని ప్రజల్లో మళ్లీ బలపడాలని తెలుగుదేశం పావులు కదుపుతోంది. వచ్చే ఎన్నికల్లో సత్తా చాటడం ద్వారా దూసుకు పోవాలనుకుంటోంది. ఈ మేరకు ప్రజాచైతన్య యాత్రలతో బాబు సహా టిడిపి నేతలు పోరాడుతున్నారు. అయితే అమరావతి ప్రాంతం తప్ప మరెక్కడా రాజధాని మార్పుపై పెద్దగా ఆందోళనలు కనింపించడం లేదు. జగన్‌కు ఇది కలసి వచ్చే అంశంగా చూడాలి. అమరావతిలో రాజధాని కోసం 33 వేల ఎకరాలతోపాటు గన్నవరం విమానాశ్రయం విస్తరణ కోసం 600 ఎకరాల భూములిచ్చిన రైతులకు ఉన్న పళంగా నష్టపరిహారం చెల్లించే పరిస్థితిలో రాష్ట్రప్రభుత్వం లేదు. దీంతో రాజధాని వ్యవహారంలో పీటముడి పడింది. ఇటు అమరావతిలోనూ, అటు విశాఖలోనూ అభివృద్ధి జరిగే అవకాశం కూడా లేకుండా పోయింది. జీవచ్ఛవంలా అమరావతి మిగిలిపోతుందని టిడిపి విమర్శలు చేస్తోంది. మొత్తంగా అమరావతి అన్నది ఇక భ్రమ మాత్రమే కాగలదు. ప్రభుత్వం మారితే..తప్ప దీనికి మళ్లీ ప్రాణప్రిష్ట జరగదు.

## తెలంగాణ 'ప్రజాభవన్' ఘటనలో కొత్త కోణం

హైదరాబాద్: హైదరాబాద్ బేగంపేట లోని ప్రజాభవన్ వద్ద ఈ నెల 23న జరిగిన ర్యాష్ డ్రైవింగ్ కేసులో.. ప్రధాన నిందితుడు సాహిల్‌ను తప్పించి మరొకరిని నింది తుడిగా చేర్చిన సంగతి తెలిసిందే. అయితే.. ఇందులో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ తనయుడిని ఎలా తప్పించారనే విషయం తాజాగా వెలుగు చూసింది. ప్రమాదం జరిగిన రోజున రాత్రి డ్యూటీలో ఉన్న ఇన్‌స్పెక్టర్ దుర్గారావు.. ఘటనాస్థలం నుంచి సాహిల్‌ను కారులో పంజాగుట్ట ఠాణాకు తీసుకొ చ్చారు. కానిస్టేబుల్‌కు అప్పగించి, పక్కనే ఉన్న ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు బ్రీత్‌ఎనలైజర్ పరీక్ష కోసం పంపారు. ఈక్రమంలో నిందితుడు తప్పించుకొని, అప్పటికే బయటున్న కారులో ఇంటికి వెళ్లాడు. తమ డ్రైవర్‌ను తన స్థానంలో పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు పంపాడు. అతడితో ప్రమాద సమయంలో తానే కారు నడిపినట్టు వాంగ్మూలం ఇప్పించేలా పురిగొల్పాడు. విషయం సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగు చూశాక కూడా ఉన్నతాధికారులకు ఇన్‌స్పెక్టర్ అసలు విషయం చెప్పకుండా గోప్య త పాటించినట్టు తేలింది. నిందితుడు తప్పించుకొని ముంబయికి, అక్కడి నుంచి దుబాయ్ పారిపో యేందుకు సహకరించినట్టు అధికారులు అంచనాకు వచ్చారు. దర్యాప్తును పక్కదారి పట్టించడంలో ఇన్‌స్పెక్టర్ కీలకంగా వ్యవహరించినట్టు పంజాగుట్ట ఠాణా సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారాలు సేకరిం చారు. ఉద్దేశపూర్వకంగానే చేసినట్టు గుర్తించాకనే.. ఇన్‌స్పెక్టర్ దుర్గారావును సస్పెండ్ చేసినట్టు స మాచారం. ఈవ్యవహారంలో ఎవరెవరి ప్రమేయం ఉందనే విషయమై ఆరా తీస్తున్నారు.

### సంతానోత్పత్తి హక్కుంది

న్యూఢిల్లీ,తమ వంశాన్ని నిలబెట్టుకునే హక్కు ఖైదీలకూ ఉంటుందని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. హత్య కేసులో జీవిత ఖైదు శిక్షను అనుభవిస్తున్న వ్యక్తికి నాలుగు వారాల పాటు పెరోల్ మంజూరు చేసింది. తన భర్త ద్వారా సంతానాన్ని పొందే అవకాశం కల్పిం చాలన్న అతని భార్య అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుంటూ కోర్టు ఈ మేరకు తీర్పు వెలువరిం చింది. భార్య వయసు 38 ఏళ్లు, భర్త వయసు 41 ఏళ్లను ప్రస్తావిస్తూ....శిక్షా కాలం పూర్తయ్యాక ఆ దంపతులకు సంతానాన్ని పొందే వయసు మిరిపోతుందని, వయోభారం వారి ఉమ్మడి ఆకాంక్షకు అవరోధంగా మారుతుందని జస్టిస్ స్వర్ణ కాంత శర్మ అభిప్రాయపడ్డారు. తన భర్త ద్వారా సంతానా న్ని పొందాలన్న భార్య హక్కును ప్రభుత్వం అడ్డుకోలేదని స్పష్టం చేశారు. ప్రస్తుత కేసులోని పూ ర్వాపరాలను పరిశీలించిన తర్వాత ఖైదీకి తన వంశాన్ని నిలుపుకొనే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తీర్పులో వివరించారు. దాంపత్య జీవనం కోసం అనుమతివ్వడం లేదని, వంశాన్ని నిలబెట్టుకోవా లన్న భార్య ఆకాంక్షను, హక్కును గౌరవిస్తున్నట్లు తెలిపారు.

# ఎంపి ఎన్నికల రేసులో లేను



హైదరాబాద్, తాను ఎంపీ టికెట్ రేసులో లేనని, నిజామాబాద్ ఎంపీగా జీవన్ రెడ్డి పోటీ చేసే అవకాశం ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఆదేశించినా తాను పోటీ చేయనని స్పష్టం చేశారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లక్ష్యం 15 లోక్ సభ స్థానాలు అని చెప్పారు. మెజార్టీ స్థానాలు తమ పార్టీయే గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల వరకు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి కొనసాగుతారని వెల్లడించారు. బీజేపీ నేతల కన్ఫ్యూజన్‌ను క్లియర్ చేయడానికే అమిత్ షా వచ్చారని చురకలంటించారు. అమిత్ షా హైదరాబాద్ వచ్చింది బీజేపీ గెలుపుకోసం కాదని, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని మార్చడానికని జోస్యం చెప్పారు. పలువురు బీజేపీ నేతలు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ బీజేపీ నేతలు అయోమయంలో ఉన్నారని.. అందుకే ఆ పార్టీ అగ్రనేత అమిత్ షా హైదరాబాద్‌కు వచ్చారన్నారు. తమ ప్రత్యర్థి కాంగ్రెస్ అని ఓ వైపు బీజేపీ.. మరోవైపు బీఆర్ఎస్ చెబుతున్నాయన్నారు. మజ్లిస్ పార్టీ మద్దతు లేకుంటే కిషన్ రెడ్డి సికింద్రాబాద్ నుంచి గెలవరని విమర్శించారు. ఇతర ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని అన్నారు. ఎల్బీనగర్‌లో తనపై గెలిచిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పార్టీ జంప్ కావడానికి సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. సుధీర్ రెడ్డి అక్రమాస్తులు కాపాడుకోవడం కోసం ఏ పార్టీలోకైనా జంప్ అవుతారని చెప్పారు. ఎన్నికల నాటికి ఎల్బీనగర్ లో 30 వేల ఫేక్ ఓట్లు యాడ్ అయ్యాయని చెప్పారు. గ్రేటర్ లో ముస్లింలు, సెటిలర్ల ఓట్లు బీఆర్ఎస్ కే పడ్డాయని అన్నారు. మంత్రి వర్గ విస్తరణ విషయంలో హైకమాండ్ జోక్యం చేసుకోబోదని, సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయమే ÷నైల్ అని చెప్పారు. మధుయాష్కీ గతంలో నిజామాబాద్ ఎంపీగాఓ సారి విజయం సాధించారు. రెండుసార్లు ఓడిపోయారు. ఇటీవల ఎల్బీనగర్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆయన స్థానికేతరుడు అని టిక్కెట్ ఇవ్వొద్దని చాలా మంది కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేసినా హైకమాండ్‌కు సన్నిహితులు కావడంతో ఆయనకే చాన్స్ దక్కింది. ఇప్పుడు బీసీ కోటాలో ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇస్తారని ఆయన ఆశిస్తున్నారు. అందుకే లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయనని అంటున్నారని చెబుతున్నారు. ఓడిపోయిన వారికి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవులు ఇచ్చే పరిస్థితి ఉండదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే మధుయాష్కీ రాహుల్ గాంధీకి సన్నిహితులు. ఆయన చెబితే రేవంత్ రెడ్డి పదవి ఇస్తారని అంటున్నారు. అందుకే రేవంత్ రెడ్డి ఇష్టమని మధుయాష్కీ చెబుతున్నట్లుగా భావిస్తున్నారు.

# ఖమ్మం రాజకీయాల్లో కాంగ్రెస్ హవా




ఖమ్మం, ఖమ్మం రాజకీయాల్లో ఇప్పుడు అంతా కాంగ్రెస్ హవా అని తేలిపోయింది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పావులు కదుపుతోంది. జిల్లాలో గతంలో మాజీమంత్రి పువ్వాడ హవా కొనసాగించారు. తనకు తిరుగులేదని ధిక్కరించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను పక్కన పెట్టారు. ఇప్పుడు ఇక పువ్వాడకు రాజకీయంగా ఎలాంటి పరపతి లేదనే చెప్పాలి. ఉమమడి జిల్లాలో ఇప్పుడు ముగ్గురు మంత్రులు ఉన్నారు. కాంగ్రెస్ బలంగా ఎదిగింది. ఇదంతా పువ్వాడ నిరంకుశ విధానాల కారణంగా జరిగిందన్నది అక్షరసత్యం.పార్లమెంటరీ పార్టీనేత నామా నాగేశ్వర రావు కూడా పెద్దగా ప్రభావం చూపే అవకాశం లేదు. గత ఎన్నికల్లో అన్నింటా బిఆర్ఎస్ విజయంతో పువ్వాడ బలం పెంచుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం ఎమ్మెల్యేగా పువ్వాడ అజయ్‌కుమార్ ఒక్కరే గెలుపొందినప్పటికీ.. ఆ తర్వాత నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, వైరా స్వతంత్ర ఎమ్మెల్యే, సత్తుపల్లి టీడీపీ ఎమ్మెల్యే టీఆర్ఎస్ లో చేరడంతో జిల్లాలో బిఆర్ఎస్ బలం ఏడుకు చేరింది. దీంతో ఇక అన్ని ఎన్నికల్లో తమకు ప్రత్యర్థులు లేరన్న ధోరణిలో పట్టు సాధించారు. అయితే మొన్నటి ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్క సీటును కూడా బిఆర్ఎస్ గెలుచుకోలేదు. దీంతో పార్లమెంట ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి అడ్రస్ గల్లంతు కానుంది. దీని ప్రభావం పక్కనున్న మానుకోటపైనా పడనుంది. కాంగ్రెస్ నుంచి మరోమాఉ రేణుకాచౌదరి రంగంలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో బీజేపీ ప్రభావం చూపక పోయినప్పటికీ.. బలపడేందుకు ప్రయత్నాలు వేగిరం చేసింది. గతంలో అనేక పర్యాయాలు ప్రయత్నించినా ఆశించిన రీతిలో ఆ పార్టీ బలం పుంజుకోలేక పోయింది. దీంతో వచ్చే ఎన్నికల్లో అయినా సత్తా చాటాలని చూస్తున్నారు.మొన్నటి ఎన్నికల్లో టీడీపీ పరోక్షంగా, ప్రత్యక్షంగా కాంగ్రెస్‌కు మద్దతు పలకడంతో బిఆర్ఎస్ పార్టీ మరింత దెబ్బతిన్నది. కమ్యూనిస్టులు పార్టీ కార్యక్రమాలు చురుగ్గా చేపట్టినా.. అనుకున్న విధంగా రాణించలేకపోయాయి. అయితే కొత్తగూడెంలో సిపిఐ నేత కూనంనేని గెలవడంతో పాటు, సింగరేణి ఎన్నికల్లో సత్తా చాటడంతో ఆశలు చిగురించాయి. భవిష్యత్‌పై ఆశలు పెంచుకుంటూ బలం పెంచుకునే దిశగా సిపిఐ అడుగులు వేస్తోంది. గతంలో పంచాయతీ ఎన్నికల నుంచి మండల, జిల్లాపరిషత్, లోక్‌సభ ఎన్నికల వరకు టీఆర్ఎస్ వరుస విజయాలు సాధించింది. గతంలో కాంగ్రెస్ నుంచి గెలిచిన పినపాక ఎమ్మెల్యే రేగా కాంతరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఇల్లెందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ, పాలేరు శాసనసభ్యుడు కందాల ఉపేందర్‌రెడ్డి ఒకరి తర్వాత ఒకరుగా కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారు. మొత్తంగా కాంగ్రెస్ డీలాపడ్డా తమ సత్తా కూడా చాటుతామని అనుకున్నారు. ఇప్పుడు వీరంతా తెరమరుగు అయ్యారు. వామపక్షాల విషయానికి వస్తే.. సీపీఎం, సీపీఐ, ఎన్డీ ప్రజాపోరాటాల్లో ముందున్నా.. ఎన్నికల్లో వెనుకబడ్డాయి. ప్రజాపోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవు తాయని సిపిఐ బలంగా నమ్మి ముందుకు సాగింది. కాంగ్రెస్‌తో పొత్తుకూడా కలసి వచ్చింది. రైతులకు గిట్టుబాటు ధరలు మొదలు అనేక సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ పోరాటాలను చేసింది. తమకు అసెంబ్లీలో బలం లేకున్నా ప్రజల్లో మాత్రం విశ్వాసం చెక్కు చెదరలేదనినిరూపించుకుంది. సిపిఎం మాత్రం ఒంటిరి పోరుతో చతికిల పడింది.

# ప్రపంచవ్యాప్తంగా పెరిగిన కేసులు.. జేఎన్1 వేరియంటే..!

న్యూఢిల్లీ, ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తోన్నది. వైరస్‌లో మ్యుటేషన్స్‌లో మారుతున్నట్లుగా పలు అధ్యయనాలు ఉన్నాయి. ఫలితంగా ఒమిక్రాన్ సబ్ వేరియంట్ జేఎన్.1 ప్రపంచవ్యాప్తంగా ప్రమాదాన్ని మరోసారి పెంచుతోంది. కొత్త వేరియంట్ అంత ప్రమాదమేమి కాకపోయినప్పటికీ.. వేగంగా వ్యాప్తి చెందడం వల్ల ముప్పు పెరుగుతుందని పరిశోధకులు పేర్కొన్నారు.ఎందుకంటే ఒమిక్రాన్ వేరియంట్లలోనే వ్యక్తులు శరీరంలోకి వేగంగా ప్రవేశించగలదని.. వ్యాధి నిరోధక వ్యవస్థను తప్పించుకుంటోందని ఆరోగ్య నిపుణులు గుర్తించారు. ఇటీవల చైనా, సింగపూర్, అమెరికా, భారత్ సహా పలు దేశాల్లో జేఎన్.1 వేరియంట్ కేసులు వెలుగు చూశాయి. కొన్ని దేశాల్లో వేరియంట్‌లు వేగంగా వ్యాప్తి చెందడంతో నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే జేఎన్.1ను వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్‌గా వర్గీకరించింది. ప్రపంచవ్యాప్తంగా మహమ్మారి పరిస్థితి ఎలా ఉందో ఓసారి తెలుసుకుందాం..!

అమెరికాలో 44 శాతం కేసులకు జేఎన్.1 వేరియంటే కారణం

అమెరికాలో క్యాన్సర్ కేసుల పెరుగుదలకు జేఎన్.1 వేరియంటే కారణమని పలు నివేదికలు ఉన్నాయి. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ విడుదల చేసిన డేటాను ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్.. డిసెంబర్ మధ్య నాటికి, దేశవ్యాప్తంగా 44 కోవిడ్ కేసులకు ఈ వేరియంట్ కారణమని పేర్కొంది. నవంబర్‌లో వేరియంట్ ప్రభావం 7 శాతం ఉండగా.. నెలలోనే భారీగా కేసులు పెరిగాయి.

నిపుణులు ఏమంటున్నారంటే..

యూఎస్ వాండర్‌బిల్ట్ యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌లోని ఇన్ఫెక్షియస్ డిసీజ్ స్పెషలిస్ట్ విలియమ్ షాఫ్నర్ మాట్లాడుతూ వేరియంట్‌తో కేసులు పెరిగేందుకు సమయం పడుతుందని.. ఒకసారి ఊపందుకుంటే విస్తృతంగా వ్యాపిస్తుందని చెప్పారు. వేరియంట్ వేగంగా పెరిగిన సమయంలో ఇన్ఫెక్షన్ వేగాన్ని వేగవంతం చేయడమే కాకుండా రాబోయే కొద్ది నెలల్లో కొత్త ఉత్పరివర్తనలు, కొత్త వేరియంట్




ప్రమాదం కూడా పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రస్తుతం జేఎన్.1 వేగాన్ని నియంత్రించడంపై దృష్టి పెట్టడం ముఖ్యమన్నారు.

హెచ్చరించిన సీడీసీ

ఇటీవల కోవిడ్ ప్రమాదంపై సీడీసీ నివేదిక. వృద్ధులకు, శిశువులకు, బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారికి, దీర్ఘకాలిక ఆరోగ్య ఉన్నవారికి, గర్భిణులు జాగ్రత్తగా ఉండాలి. వారికి సోకితే ప్రమాదకరంగా ఉంటుందని. చాలా సందర్భాలలో జేఎన్.1 వేరియంట్ తీవ్రమైన అనారోగ్యానికి కావలసిన అవకాశాలు తక్కువ.. దాన్ని తేలిగ్గా తీసుకొని తప్పు చేయకూడదని నిపుణులు గుర్తించారు.

చైనాలో మరణాలు..

జేఎన్.1 వేరియంట్ కారణంగా చైనా మరణాలు పెరిగినట్లు పలు నివేదికలు కనిపిస్తున్నాయి. అయితే, మరణాలతో సంబంధం ఉందా? లేదా ? అనేది అధికారులు ధ్రువీకరించడం లేదు. వృద్ధులే కాకుండా యువకులు, పిల్లలు సైతం కొవిడ్‌తో ప్రాణాలు కోల్పోతున్నారని ఆరోగ్య అధికారి ఒకరు పేర్కొన్నారు. మరణాలతో చైనాలో పరిస్థితి భయానకంగా మారుతోంది.

# ట్రంప్‌కు షాక్ మీద షాకులు!



వాషింగ్టన్, రెండవ సారి అమెరికా అధ్యక్ష పీఠం అధిష్ఠించాలని బావిస్త న్న డొనాల్డ్ ట్రంప్‌కు దారులు ఒక్కొక్కటిగా మూసుకుపోతున్నాయి. రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి త్వానికి పోటీ చేసేందుకు ఆయన అనర్హుడంటూ కొలరాడో న్యాయస్థానం ప్రకటించిన పట్టుమని పదిరోజుల గడవక ముందే.. మరో రాష్ట్రం షాక్ ఇచ్చింది. ట్రంప్ పోటీకి అనర్హుడంటూ మైనే స్టేట్ గురువారం ప్రకటించింది. అమెరికా చట్టసభ క్యాపిటల్ పై 2021, జనవరి 6వ తేదీన ట్రంప్ మద్దతు దారులు దాడి చేశారు. అయితే ఆ దాడికి అప్పటి దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపే ప్రధాన కారణమని ఆరోపణలు వెల్లువెత్తుతున్న సంగతీ తెలిసిందే. దీంతో.. వచ్చే ఏడాది జరగబోయే అధ్యక్ష ఎన్నిక మైనే స్టేట్ తరపున పోటీ చేసేందుకు ట్రంప్ అనర్హుడంటూ అక్కడి ఎన్నికల విభాగం నిర్ణయించింది. దీంతో.. మైనే రాష్ట్ర కార్యదర్శి షెన్నా బెల్లోస్ గురువారం ప్రకటన చేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2024 అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి.. రిపబ్లికన్ పార్టీ తరపున నామినేషన్‌లో ముందంజలో ఉన్నారు. కానీ 2020 ఎన్నికలకు సంబంధించి తప్పుడు ప్రచారంతో ఆయన తిరుగుబాటును ప్రేరేపించారు. క్యాపిటల్‌పైకి కవాతు చేయాలని ట్రంప్ తన మద్దతుదారు లను కోరారు అని షెన్నా బెల్లోస్ పేర్కొన్నారు. ఇక.. రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ చేసేందుకు ఆయన అనర్హుడంటూ కొలరాడో కోర్టు ప్రకటించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర రిపబ్లికన్ ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆయనపై అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే. క్యాపిటల్ భవనంపై దాడికి సంబంధించిన కేసులోనే కోర్టు ఈ మేరకు సంచలన తీర్పు వెలువరించింది. అధ్య క్ష పదవికి పోటీ చేస్తున్న నేతపై ఇలా అనర్హత పడటం అమెరికా చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.ప్రభుత్వానికి వ్యతిరేకంగా ట్రంప్ హింసను ప్రేరేపించారనడానికి బలమైన సాక్ష్యాలు ఉన్నాయని కోర్టు తీర్పు సందర్భంగా వ్యాఖ్యానించింది. అమెరికా రాజ్యాంగం లోని 14వ సవరణ సెక్షన్ 3 నిబంధన ప్రకారం.. ఆయన ప్రైమరీ ఎన్నికల్లో పోటీకి అనర్హుడని తేల్చింది. అయితే దీనిపై యూఎస్ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్‌నకు అవకాశం కల్పించింది. అందుకోసం వచ్చే ఏడాది జనవరి 4వ తేదీ వరకు ఈ ఉత్తర్వుల అమలును నిలిపివేస్తున్నట్లు తెలిపింది. దీంతో ట్రంప్ భవితవ్యాన్ని అమెరికా సుప్రీంకోర్టు తేల్చనుంది. తాజా పరిణామాలతో (సర్వోన్నత న్యాయ స్థానంలో ఊరట లభిస్తే తప్ప).. రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వానికి కొలరాడో, మైనే స్టేట్ జరిగే ఎన్నికల్లో అభ్యర్థుల జాబితా నుంచి ట్రంప్ పేరును తొలగించాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది మార్చి 5న అక్కడ జరిగే రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికలు.. నవంబరు 5న జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి.

# లోక్‌సభ ఎన్నికలకు బీఆర్ఎస్ సన్నద్ధం..!

# జనవరి 3 నుంచి సన్నాహక సమావేశాలు




హైదరాబాద్,పార్లమెంట్ ఎన్నికలకు భారత్ రాష్ట్ర సమితి సమాయాత్తమవుతోంది. ఇందులో భాగంగా జనవరి 3 నుంచి పార్లమెంట్ నియోజకవర్గాల వారిగా సన్నాహక సమావేశాలను నిర్వహించబోతున్నారు. పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ తెలంగాణ భవన్ వేదికగా వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, సెక్రటరీ జనరల్ కే కేశవరావు, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డి తదితర కీలక నేతలు సమావేశాలు నిర్వహించారు. సమావేశాలు రెండు విడుతల్లో జరుగుతున్నాయి. తొలి విడతలో జనవరి 3 నుంచి 12 వరకు తెలంగాణ భవన్‌లో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు కొనసాగుతున్నాయి.

ఉండు

సంక్రాంతి తర్వాత రెండో విడత..

సంక్రాంతి పండగ నేపథ్యంలో మూడు రోజుల విరామం అనంతరం మళ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. జనవరి 3న ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంతో సన్నాక సమావేశాలు ప్రారంభం అవుతాయి. 4న కరీంనగర్, 5న చేవెళ్ల, 6న పెద్దపల్లి, 7న నిజామాబాద్, 8న జహీరాబాద్, 9న ఖమ్మం, 10న వరంగల్, 11న మహబూబాబాద్, 12న భువనగిరి సమావేశాలు జరుగుతాయి. రెండో విడతలో భాగంగా 16న నల్గొండ , 17న నాగర్ కర్నూల్, 18న మహబూబ్‌నగర్, 19న మెదక్, 20న మల్కాజ్‌గిరి, 21 సికింద్రాబాద్, హైదరాబాద్ నియోజక వర్గ సమావేశాలు జరుగుతున్నాయి. సమావేశాలకు ఆయా పార్లమెంట్ పరిధిలోని ముఖ్యులందరినీ ఆహ్వానించారు. ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల ఎంపీలు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, జడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మేయర్లు, మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్చార్జీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు ఇలా కీలక నేతలు సమావేశాలకు హాజరు అవుతారు.

ఎన్నికల్లో వ్యూహంపై చర్చలు

తెలంగాణ భవన్‌లో జరిగే ఈ సమావేశాల్లో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. మీటింగ్‌కు హాజరయ్యే ముఖ్యనేతల అభిప్రాయాలను తీసుకుని పటిష్టమైన కార్యాచరణను రూపొందించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం స్వల్ప ఓట్ల శాతం తేడాతోనే అనేక సీట్లు చేజారిన నేపథ్యంలో వాటిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జరగనున్న ఈ సమీక్ష అనంతరం ప్రజాక్షేత్రంలో ప్రచారపర్వాన్ని బలంగా నిర్వహించేందుకు పార్టీ కసరత్తు చేస్తోంది.

## అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన కెసిఆర్

కోరుట్ల,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. బీర్పూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన 14 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మానిఫెస్టోలో పెట్టిన పథకాలన్నింటినీ అమలు చేయాలని కోరారు. యువవికాసం కార్యక్రమంలో నిరుద్యోగ భృతి, మహిళలకు స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చి ఆరు గ్యారంటీలలో చేర్చలేదని పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వానికి కొంత సమయం ఇస్తామని, తరువాత ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. ప్రభుత్వం రైతు బంధు, రుణమాఫీ, ఉచిత కరెంట్‌పై దృష్టిని సారించాలని సూచించారు.

# ముదిరిన కన్నడ భాషా ఉద్యమం

కర్ణాటక,కర్ణాటకలో భాషా వివాదం మరింత ముదిరింది. దుకాణాదారులు, ఇతర వ్యాపార సంస్థల సైన్ బోర్డులలో 60 శాతం వరకూ కన్నడ భాషనే వినియోగించాలన్న ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తోంది. కర్ణాటక రక్షణ వేదిక సభ్యుల దాడులు పలు ప్రాంతాల్లో ఉద్రిక్తతలకు దారితీశాయి. అటు.. ఆందోళనకారుల తీరుపై ప్రభుత్వం సీరియస్ అయింది. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఊరుకునేదిలేదంటూ వార్నింగ్ ఇచ్చింది. కర్ణాటకలో వెలుగు చూసిన భాషా వివాదం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. '60 శాతం కన్నడ' పేరుతో ఓ ఉద్యమం తెరమీదికి వచ్చింది. కర్నాటకలో వ్యాపారాలు నిర్వహించేవారు.. దుకాణాల ముందు ఇంగ్లీష్‌లో సైన్ బోర్డుల ఏర్పాటు చేయడంతో కన్నడ భాష అంతరించే ప్రమాదం ఉందంటూ కర్ణాటక రక్షణ వేదిక ఆందోళనలకు దిగింది. వాణిజ్య వ్యాపార సంస్థల సైన్ బోర్డులపై '60శాతం కన్నడ' అక్షరాలే ఉండాలన్న నిబంధనను అమలు చేయాలని పట్టుబడుతోంది. ఈ క్రమంలోనే.. నేమ్ బోర్డుల విషయంలో టీఏ నారాయణగౌడ ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అయితే.. బెంగళూరులో కర్ణాటక రక్షణ వేదిక నిర్వహించిన ర్యాలీలు ఉద్రిక్తతకు దారితీశాయి. కెంపెగౌడ ఎయిర్‌పోర్ట్‌తోపాటు పలు ప్రాంతాల్లో రెచ్చిపోయిన ఆందోళనకారులు.. హోటళ్లు, దుకాణాలపై ఆంగ్లంలో ఉన్న సైన్‌బోర్డులను తొలగించి విధ్వంసం సృష్టించారు. కన్నడలో సైన్‌బోర్డులకు సంబంధించి బెంగళూరు నగర పాలక సంస్థ ఇచ్చిన ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇక.. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు లాఠీఛార్జ్ చేసి ఆందోళనకారులను అడ్డుకున్నారు. ఆయా ఘటనల్లో పాల్గొన్నవారిని అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటక రక్షణ వేదిక నేతలను అరెస్ట్ కోర్టులో హాజరుపర్చగా.. 14 రోజుల రిమాండ్ విధించింది. కర్ణాటక రక్షణ వేదిక ఆందోళనల నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. తాజా పరిస్థితులపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించిన ఆయన.. కర్నాటకలో సైన్ బోర్డులు, నేమ్‌ప్లేట్లలో 60 శాతం కన్నడలో ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఫిబ్రవరిలోగా మార్పులు చేయాలని షాపుల యజమానులను ఆదేశించామని చెప్పారు. ఉత్తర్వులు అమలయ్యేందుకు ఒక ఆర్డినెన్స్‌ను కూడా తీసుకొస్తామని తెలిపారు. అయితే.. రెచ్చిపోయి వ్యవహరిస్తే సహించేదిలేదన్నారు సీఎం సిద్ధరామయ్య. ఇక.. కన్నడ పరిరక్షణ పేరిట ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడాన్ని ఉపేక్షించబోమన్నారు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్. రాష్ట్ర భాషను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉ




ఉందన్నారు. కన్నడ కోసం పోరాడుతోన్న వారికి తాము వ్యతిరేకం కాదు.. వారిని గౌరవిస్తాం.. కానీ.. విధ్వంసానికి పాల్పడితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అంతేకాదు ప్రజాస్వామ్యంలో ఎవరైనా నిరసన వ్యక్తం చేయొచ్చు.. నల్ల జెండాలతో ఆందోళన చేయొచ్చు.. ప్రభుత్వ ఉత్తర్వులు అమలు చేయాలని కోరవచ్చు.. కానీ.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదు.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఉపేక్షించబోమని హెచ్చరించారు. మొత్తంగా.. కర్నాటకలో నేమ్‌బోర్డులపై 60 శాతం కన్నడ భాష ఉండాలంటూ బెంగళూరు మున్సిపల్ అధికారులు గత వారం జారీ చేసిన ఉత్తర్వులను ముఖ్యమంత్రి మరోసారి సమర్థించినట్లయింది. అయితే.. కన్నడ భాషా ఉద్యమం.. జిల్లాలు, రూరల్ ప్రాంతాలకు విస్తరిస్తుండడంతో పరిస్థితులు రాబోయే రోజుల్లో ఎలా ఉంటాయో చూడాలి మరి.

## తిరుమలలో వైభవంగా ప్రణయ కలహ మహోత్సవం

అమరావతి,మలయప్పస్వామి వారు పల్లకీ ఎక్కి మహాప్రదక్షిణ మార్గంలో స్వామి పుష్కరిణి వద్దకు వచ్చారు. ఇంతలో అమ్మవార్లు వేరొక పల్లకీపై అప్రదక్షిణంగా స్వామివారికి ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరపున జీయ్యంగార్లు పూలచెండ్లతో స్వామివారిని మూడుసార్లు తాడించారు. స్వామివారు బెదిరినట్లుగా నటించి తానేమి తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడతారు. అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూరహారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆ తరువాత ఆస్థానం నిర్వహించారు. ఈ ఉత్సవంలో శ్రీ నమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని పాసురాలను నిందా –స్తుతి శైలిలో అర్చకులు

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com